

నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

03 శనివారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఆన్లైన్లో టికెట్ బుకింగ్



**డిపో మేనేజర్ సునీత**

సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్): సూర్యాపేట నుండి హైదరాబాద్ కు ప్రతి 15 నిముషాలకు ఒక బస్ ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వి సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతు రీజినల్ మేనేజర్ నల్గొండ వారి సూచనల మేరకు దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆన్లైన్ ద్వారా బస్ టికెట్ రిజర్వేషన్ సౌకర్యం పొందవచ్చునని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 7 డిపోలలో రిజర్వేషన్ సౌకర్యం కలదని చెప్పారు. శ్రీశైలం డీలక్స్ బస్సు సూర్యాపేట నుండి ప్రతి రోజు ఉదయం 06:50 మరల 9.30కి బయలుదేరుతందని తెలిపారు. ఈ బస్సు నల్గొండ, దేవరకొండ, అచ్చంపేట మీదుగా శ్రీశైలం వెళ్తుందని ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలాగే శ్రీశైలం నుండి ఉదయం 4.30కు, మరల మధ్యాహ్నం 03:00 కి సూర్యాపేట కు బస్సులు ఉన్నాయని అన్నారు. మరిన్ని వివరాలకు 7382943819 చరవాని ద్వారా సంప్రదించాలని కోరారు.

## కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

- **కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున**



నల్లగొండ-అక్టోబర్ 2( సత్య నిష్ఠ) కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, పేదల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట సంఘం జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.

**62 రకాల కుల వివక్షలను వెలుగులోకి తెచ్చిన ఉద్యమం**

1998 అక్టోబర్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న 62 రకాల కుల వివక్ష రూపాలు వెలుగులోకి వచ్చాయని నాగార్జున తెలిపారు. ఈ వివక్షలకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల ఫలితంగా అసెంబ్లీలో చర్చ జరిగి, వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి 106 ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద నిధుల కేటాయింపు, దళితుల స్మశాన వాటికలకు భూమి కేటాయింపు వంటి అంశాల్లో సంఘం పోరాటాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలుతోపాటు దళితులు, గిరిజనులు, పేదల హక్కుల కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. అయినప్పటికీ నేటికీ కులం పేరుతో దూషణలు, దాడులు, హత్యలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. భూమి, గట్టు వంటి వివాదాల్లోనూ దళితులు వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**సంక్షేమహాస్టళ్లకు నిధులు కేటాయించాలి**

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు నాణ్యమైన భోజనం, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని నాగార్జున డిమాండ్ చేశారు. హాస్టళ్ల నిర్వహణకు సరిపడా నిధులు కేటాయించకుండా విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించాలని కోరారు. కుల వివక్షకు తోడు పేదరికం, నిరుద్యోగం దళితుల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్నాయని తెలిపారు. దేవాలయాల్లో ప్రవేశం నుంచి ఉద్యోగ ప్రదేశాల వరకు వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

**రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత**

డాక్టర్ గాదె లింగస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు దళితులు, గిరిజనులు, పేదలకు పూర్తిస్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు. బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడంతో సంక్షేమ కార్యక్రమాలు నీరుగారుతున్నాయని విమర్శించారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లు తొలగించకుండా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉండాలని కోరారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. లెక్చరర్, కవి, రచయిత లింగమూర్తి మాట్లాడుతూ చదువు ద్వారానే విజ్ఞానం, సామాజిక చైతన్యం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు సమాజాన్ని అధ్యయనం చేసి, కుల వివక్షకు, మతం పేరుతో జరిగే మారణహోమాలకు వ్యతిరేకంగా ప్రశ్నించే గొంతుకలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

లిహక్కుల సాధన కోసం నిరంతర పోరాటంలి

దళితుల హక్కులు, సంక్షేమం, సామాజిక సమానత్వం సాధించే వరకు కెవిపిఎస్ పోరాటాలు కొనసాగుతాయని నాగార్జున స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారం, విద్యార్థులకు మెరుగైన వసతులు, బడ్జెట్‌లో తగిన నిధుల కేటాయింపు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి డిమాండ్ల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ, సహాయ కార్యదర్శులు కోడిరెక్క మల్లన్న, బొల్లు రవీంద్రకుమార్, ఒంటెపాక కృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కిరణ్‌కుమార్, బొంగురాల వెంకటయ్య, శంకర్, లింగస్వామి, నరేష్, నాగన్న, రాంబాబు, నాగరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ఓబీసీ కాలము చేర్చాల్సిందే

- **40 ప్రశ్నలతో జారీ చేసిన కులగణన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



జాజిరెడ్డిగూడెం-అక్టోబర్ 2( సత్యనిష్ఠ): జాతి జనగణలో ఎస్సీ,ఎస్టీ లతోపాటు ఓబీసీ కాలమును కూడా చేర్చాల్సిందేనని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో కేంద్ర ప్రభుత్వం ఓబిసి కులగణన చేపడతామని హామీ ఇచ్చి ఈరోజు ఆ యొక్క హామీని విస్మరించింది దని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సినటువంటి మిగతా పార్టీలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని అన్నారు. బీసీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్న బీసీల సమస్యలు తీరడం లేదన్నారు. బీసీల జనాభా ఎంతో తేలితేనే వారికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో నిష్పత్తి ప్రకారం వాటా దక్కుతుందని అన్నారు.జనగణన పై జాతీయ స్థాయిలో అఖిలపక్ష పార్టీల మేధావుల కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు.బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే 40 ప్రశ్నలతో కూడిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం పూర్తి బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు. బిసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొల్లెపల్లి స్వామి గౌడ్, జక్కుల మధు, బైరు నాగరాజు గౌడ్, నకిరేకంటి సైదులు, బూడిద ప్రవీణ్,జోగు గణేష్, నోముల శేషు, సతీష్, శ్రీనివాస్ రెడ్డి,తీగల శ్యామ్,అంజి, శ్రవణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



- **గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి**

కోదాడ-సెప్టెంబర్ 2 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కట్టా సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహన ర్యాలీతో బయలుదేరి బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ అహింసా మార్గంలో నడిచి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేశారని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోంపేట బాలకృష్ణ, సాతులూరి గురవయ్య, మేకల ప్రతాప్, సజ్జల రామ్మోహన్, ఆత్మూరి సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, నరేష్ రెడ్డి, కనగాల వీరబాబు, కొత్త రాంబాబు,వెంకటాచారి, రాయబారపు ఆశిష్,ఉల్లేందుల శ్రీనివాస్, హరినాథ్, వెంకటేశ్వర్లు, శ్రీవత్సవ, ఉపేందర్ గౌడ్, వెంకటేశ్వర రావు, మాదాల రాంబాబు, చల్లా బాబురావు, సూరిబాబు, కొండా అనిల్, వేణు, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ పీహెచ్‌డీ విద్యార్థి కంపాటి వెంకట్ గౌడ్ మృతికి జాజుల లింగంగౌడ్ నివాళి



**హైదరాబాద్-అక్టోబర్ 2 (సత్య నిష్ఠ)**

ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ విద్యార్థి, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఎదుళ్లచెరువు గ్రామానికి చెందిన కంపాటి వెంకట్ గౌడ్ దారుణ హత్యకు గురై మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.శుక్రవారం వెంకట్ గౌడ్ భౌతికకాయాన్ని సందర్శించిన లింగంగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరికి ఎలాంటి హాని తలపెట్టని వెంకట్ గౌడ్‌ను దారుణంగా హత్య చేయడం అత్యంత బాధాకరమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆయన అకాల మరణం ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఓయూ విద్యార్థి లోకానికి తీరని లోటని అన్నారు. చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని,ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బిసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొల్లెపల్లి స్వామి గౌడ్, జక్కుల మధు, బైరు నాగరాజు గౌడ్, నకిరేకంటే సైదులు, బూడిద ప్రవీణ్,జోగు గణేష్, నోముల శేషు, సతీష్, శ్రీనివాస్ రెడ్డి,తీగల శ్యామ్మ,అంజి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కోదాడ - అక్టోబర్ 2 (సత్యనిష్ట)** కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను కోదాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహానీయుడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటి పులి వెంకటేష్ బషీర్ భాయ్ కందుల కోటేశ్వరరావు ఎస్ కే షఫీ కోటిరెడ్డి పాశం సీను వంగూరి గోపి రామినేని శ్రీనివాసరావు నంబూరి సూర్యం కాంపాటి శ్రీనివాస్ గర్నె శ్రీధర్ దండా వీరభద్రం బైజాన్ బాగ్దాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ అజీం యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ లిక్కి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 నుండి 8 వరకు సేవ్ డెమోక్రసీ వారం

- **డిసిసి అధ్యక్షులు పున్నా కైలాస్ నేత**

**నల్లగొండ-అక్టోబర్ 2( సత్యనిష్ట)**



ఏఐసీసీ ,టీపీసీసీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 8 వరకు సేవ్ డెమోక్రసీ వారం గా ప్రకటించిన నేపథ్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో యాదవ భవన్‌లో ఇండియా కూటమి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత,టీజెస్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సీఈసీ చేపట్టిన సర్ ప్రక్రియ బీజేపీ కి అనుకూలంగా జరుగుతుందని.ఇది దేశానికి ప్రమాదమని, ప్రజాస్వామ్య హత్యని అన్నారు. సీఈసీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి మోడీ అమిత్ షా లకు,తొత్తుగా పనిచేస్తూ సుమారు 13 కోట్ల సామాన్య పేదల ఓట్లు తొలగించారని ఇది రాజ్యాంగ విరుద్ధమని, దీన్ని దేశ ప్రజలను తీవ్రంగా ఖండించాలని, బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈనెల 5వ తేదీన అఖిలపక్ష పార్టీల సమావేశాలు,7 తేదీన జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ర్యాలీ క్లాక్ టవర్ నుండి గాంధీ విగ్రహం వరకు జరుగుతుందని తెలిపారు. మోడీ, అమిత్ షా లు రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు,చర్లపల్లి గౌతమ్,ఎండి అజీజ్,మట్టపల్లి నాగరాజ్, అనంత సాయి కుమార్, దండంపల్లి శంకర్, దీపంగి అశోక్, మధగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా కార్యక్రమాలు

**నల్లగొండ-- అక్టోబర్ 2 (సత్య నిష్ట)**




తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ నల్లగొండలో గాంధీ జయంతి వేడుకలను అక్టోబర్ 2న ప్రిన్సిపల్ డాక్టర్.పవిత్రవాణి కర్ణ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్లు I,II ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన ఆశయాలను విద్యార్థులు స్మరించుకున్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని లివ్యాసరచన, చిత్రలేఖనం పోటీలులి నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ధ్రువపత్రాలను అందజేశారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సామూహికంగా స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమం మేరా యువ భారత్--నల్లగొండ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్‌లిలి సహకారంతో, స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమంతో అనుసంధానంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, సామాజిక బాధ్యత, పరిశుభ్రతపై అవగాహన, సేవాభావం పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమం నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ సుల్తానా షేక్, డాక్టర్ సి.హెచ్ రజిత, అధ్యాపకురాలు ఎ. అన్నపూర్ణ, డి. హరినాథ్, బాబురావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో చింతా బాబు మాదిగ

- **ఉన్నత కుటుంబాన్ని వదిలి ఉద్యమాలు ఊపిరిగా బాబు**
- **అన్న ఆపద అంటే, నేనున్నానంటూ ముందుండే మంచి మనిషి**



**కోదాడ - సెప్టెంబర్ 2 (సత్యనిష్ట)** ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా కోదాడ టౌన్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో పేదలకు వస్త్ర దాన చేస్తున్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు. చింతా బాబు మాదిగ పాల్గొని మాట్లాడు తూ గాంధీజీ మరియు అంబేద్కర్ స్వాతంత్రం కోసం పోరాడి ఈ దేశానికి వన్నె తెచ్చిన మహనీయులు, ఆయన పుట్టిన రోజు జరుపు కోవడం ఎంతో ఆనందంగా ఉందని గాంధీజీ, అంబేద్కర్ లను ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవకు పాటు పడాలని మనస్ఫూర్తిగా కోరు తున్నానని తెలిపారు. ఇంకా ఎంతో మంది నాయకులు త్యాగ ఫలితమే మనకు స్వతంత్రం. కాని మనం మాత్రం సామాజిక సేవలు ఉద్యమం లో చేపట్టాలనీ, సామాజిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్. పి సత్య బాబు, మాజీ వార్డు మెంబర్లు సీతారాం సింగ్, మరియు ఆనంద్, శీను తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు 'ఎంబీబీఎస్' సీటు



**చండూరు-సత్యనిష్ఠ :** నిరుపేద కుటుంబానికి చెందిన ఓ గ్రామీణ విద్యార్థిని పట్టుదలతో శ్రమించి నీట్ ఫలితాల్లో ప్రతిభ చాటి, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. చండూరు పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన నరాముల వెంకటయ్య కుమార్తె గంగోత్రి, స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పాఠశాల విద్య పూర్తి చేసింది. అనంతరం హైదరాబాద్ హయత్‌నగర్‌లోని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో బైపీసీ పూర్తి చేసి, నీట్‌లో ఉత్తమ ర్యాంక్ పొందింది. ఈ సందర్భంగా శ్రీ వశిష్ట కళాశాల ప్రతినిధులు జీఎం వంశీ, డీన్ శ్రీనివాస్ గౌడ్, ఏజీఎం విజయ్ ప్రకాశ్ చండూరుకు విచ్చేసి, కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ ఆధ్వర్యంలో గంగోత్రిని ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థిని మెడికల్ సీటు సాధించడం అభినందనీయమని కరస్పాండెంట్ శేఖర్ పేర్కొనగా, కళాశాల పటిష్టమైన అకాడమిక్ ప్రోగ్రామ్ వల్లే తన విజయం సాధ్యమైందని గంగోత్రి తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహబూబ్, మార్కెటింగ్ ఇంచార్జ్ పేర్ల గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 50 ఏళ్ల విమలక్కల పాటల పయనానికి ప్రణవిల్లుతూ...

**సత్యనిష్ట-ఆర్ సి హుజుర్నగర్ (ఎస్ కే అజరుద్దీన్)**

50 ఏండ్ల విమలక్క పాటల పయనానికి ప్రణమిల్లుతూ...
విప్లవ పూదోటలో పూసిన మందారం విమలక్క...
నిప్పుల కొలిమిలో మండేటి స్వరం మా విమలక్క...

"విప్లవ పూదోటలో"

తండ్రి అడుగుజాడల్లో అరుణోదయ తలుపు తట్టితివి..
తరాలుగా అణచబడిన తాడితులకు అండైతివి..
ప్రశ్నించే గొంతువై ప్రజల మధ్య వుంటివి..
తుపాకీ తూటా కన్నా పదునైన పాటైతివి...

"విప్లవ పూదోటలో"

పసిబిడ్డల నొదిలిపెట్టి పాటతో పయనిస్తివి..
పల్లె పల్లె తిరుగుతూ గొంతెత్తి పాడితివి..
దొరల భూస్వాముల గడీలకెదిరెల్లితివి..
నెత్తుటి మడుగులో ఒరిగిన వీరుల కథలు చెప్పితివి..
"విప్లవ పూదోటలో"
శ్రీకాకుళ పోరాటపు స్ఫూర్తి నీవు పొందితివి..
ఎర్రజెండా చేతబట్టి పిడికిలిని ఎత్తితివి..
అడవి బిడ్డల ఆక్రందనను అక్షరంగా మలచినట్టి..
మిత్రన్నతో జతకలిసి ముందుకు నువు సాగితివి..
"విప్లవ పూదోటలో"
లారీలు తూటాలకు ఎదురొడ్డి నిలిచితివి..
జైల్లో నిను బంధించినా జంగు సైరన్ మోగించితివి..
పాడితే చంపుతామని బెదిరింపులే వచ్చినా..
తెలంగాణ ఉద్యమ గొంతుకవై ముందుంటివి..

"విప్లవ పూదోటలో"

జనముక్తి గీతాల జైత్రయాత్ర చేసితివి..
సామాజిక తెలంగాణకై ప్రతిన నీవు బూనితివి..
యాభై ఏండ్ల నీ పాట పయనంలో విమలక్క..
సుస్థిరం చరితలో నీ స్థానం విమలక్క..
"విప్లవ పూదోటలో"

**రామ్ సైదులు**
**మలిదశ తెలంగాణ ఉద్యమకారులు**
**పొనుగోడు గ్రామం, గరిడేపల్లి మండలం, సూర్యపేట జిల్లా**
**సెల్ నెంబర్: 8185810083**

# గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

- **పల్లె పండుగ ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి బాటలు**
- **రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



విఆర్ పురం- సత్యనిష్ఠ

పోలవరం జిల్లా జాతిపిత మహాత్మునికి నివాళి అర్పించడం యావత్తు జాతి బాధ్యతే అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం గడువోకుర్తి పంచాయతీ చీడిపాలెంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు స్థానిక కూటమి శ్రేణులు సాదర స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం, సేవాభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకురావాలన్నారు. సర్వమత సమ్మేళనానికి ఆయన చూపిన బాటలు నేటికీ ఆదర్శమన్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యమన్న విషయాన్ని ఆనాడే మహాత్ముడు గుర్తించినట్లు పేర్కొన్నారు.

సేవా సంకల్ప్ అభియాన్ సేవా మేరా యోగదాన్

సేవా సంకల్ప్ అభియాన్ పథకం ప్రయోజనకర కార్యక్రమం అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం చీడిపాలెం గ్రామంలో సేవా సంకల్ప్ అభియాన్ -- సేవా మేరా యోగ్‌దాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా సాగాలన్నారు. పల్లెపండుగ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు బాటలు వేసుకోవచ్చన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిం చడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో ప్రజాసేవ, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలోఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, సీనియర్ టీడీపీ నాయకులు గణజాల తాతారావ్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్,చెక్కా పండుబాబు,ఎలిశెట్టి అప్పలరాజు, గడుఒకుర్తి పంచాయతీ నాయకులు ముర్ల వీరబాబు,చలుమర్తి బన్ను,రెడ్డి వెంకటరమణ,పడాల కాటమరాజు, సూరిశెట్టి సురేష్, వాడపల్లి గంగరాజు, చెక్కా లోవరాజు,ఏ పి ఓ శ్రీనివాస్, గడుఒకుర్తి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణదొర, పంచాయతీ కార్యదర్శి వి ఆర్ ఓ సచివాలయ సిబ్బంది,పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

## 25, 26 తేదీల్లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి

**సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్**




భువనగిరి- అక్టోబర్ 2( సత్య నిష్ట)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఎన్నికలలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని , కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25, 26 తేదీలలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాలో కార్మికులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని సి ఐ టి యు (సీఐటీయూ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.

శుక్రవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్ షాప్ కి జె. మల్లికార్జున్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వర్క్ షాప్ ప్రారంభానికి ముందుగా పులిగిల్ల మాజీ ఆదర్శ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి గారి అకాల మరణానికి సంతాపం తెలియజేసి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది.

అనంతరం జరిగిన జిల్లా వర్క్ షాప్‌లో నాయకులు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని దాన్ని వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కూడా రాష్ట్రంలో లేబర్ కోడ్ లకు మద్దతుగా షాపింగ్ కాంప్లెక్స్ లు , పెట్రోల్ బంక్ లలో కార్మికుల పని గంటలు 10 గంటలకు పెంచుతూ అధికారంలోకి రాగానే 282 జి ఓ ను విడుదల చేశాడని కార్మికులను దోచుకునేదగ్గర అంత ఒకటయ్యారని విమర్శించారు.ఎన్నికల ముందు అంగన్వాడీ, ఆశా,గ్రామ పంచాయతీ, స్కీమ్ వర్కర్స్ లాంటి రంగాల కార్మికుల కనీస వేతనం 26 వేలు చేస్తామని ,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరించారని విమర్శించారు.కార్మిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని స్పష్టం చేశారు. అక్టోబర్ 25 న పరిశ్రమల కార్మికులతో అక్టోబర్ 26న అంగన్వాడీ, ఆశా,గ్రామ పంచాయతీ, భవన నిర్మాణం, ట్రాన్స్ పోర్ట్, హమాలీ తదితర రాష్ట్ర వ్యాపిత రంగాలతో ఇందిరా పార్క్ వద్ద జరిగే ఈ మహా ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

ఈ జిల్లా వర్క్ షాప్ కు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ,జిల్లా కోశాధికారి ఎండి పాషా, ఉపాధ్యక్షులు దోనూరు నర్సిరెడ్డి ,గొరిగే సోములు, సుబ్బూరు సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులు సిహెచ్ రమేష్ , నకిరేకంటి రాము, పొట్ట యాదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, మొరిగాడి రమేష్ ,పోతరాజు జహంగీర్, చీమకండ్ల శ్రీరాములు,చాపల మారయ్య, తూటి వెంకటేష్,జంగయ్య, సీస శ్రీను,సంగీ రాజు,యస్ కె శ్రీను, వడ్డేపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే సూర్యాపేటలో "జల్సా-ఎ-ఖాతీముల్ అంబియా" మహాసభ

- **కన్వీనర్ ఖలీల్ అహ్మద్**



**సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్)**

జిల్లా కేంద్రంలోని మజ్లిస్-ఎ-తహఫ్ఫుజ్ ఖాతే నబువ్వత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 3న సూర్యాపేటలో 'జల్సా-ఎ-ఖాతీముల్ అంబియా వ ఇస్లా-ఎ-ముఆషిరా' పేరిట భారీ ధార్మిక, సామాజిక సంస్కరణల మహాసభ నిర్వహించనున్నట్లు సభ కన్వీనర్ హాఫీజ్ ఖలీల్ అహ్మద్ తెలిపారు. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం రాత్రి 8:30 గంటలకు మస్జిద్-ఎ-అక్సా ప్రాంగణంలో జరిగే ఈ సభకు దేశంలోని ప్రముఖ ఇస్లామిక్ విద్వాంసులు, ఉలేమాలు, మతపెద్దలు హాజరై ధార్మిక, సామాజిక అంశాలపై ప్రసంగించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గుజరాత్‌లోని బరోడాకు చెందిన ప్రముఖ ఇస్లామిక్ విద్వాంసులు హజ్రత్ మౌలానా ముఫ్తీ షఫీక్ అహ్మద్ సాహబ్ దామత్ బరకాతుహు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రసంగం చేయనున్నారని తెలిపారు. మౌలానా అఖ్తర్ ముజాహిరి సాహబ్ గౌరవ అధ్యక్షతన ఈ సభ కొనసాగుతుందని వివరించారు. సూర్యాపేట జిల్లాలోని ఉలేమాలు, హాఫీజ్‌లు, మస్జిద్ ఇమామ్‌ల ఆధ్వర్యంలో సభకు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. అలాగే, సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నర్సింహా గారు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు, కాబట్టి, మన, జిల్లాలోని ముస్లిం సోదరులంతా అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభను విజయవంతం చేయాలని కన్వీనర్ హాఫీజ్ ఖలీల్ అహ్మద్ కోరారు.

# వాకర్స్ అసోసియేషన్, జనయేత్రి ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**మిర్యాలగూడ-అక్టోబర్ 2( సత్య నిష్ట)**
మిర్యాలగూడ పట్టణంలోని జీజేసీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. జనయేత్రి ఫౌండేషన్ మరియు రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కామిశెట్టి సత్యనారాయణ సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి వాకర్స్‌తో పాటు పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.



ఈ కార్యక్రమానికి 17వ వార్డు కౌన్సిలర్, ఎన్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో జీజేసీ గ్రౌండ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాకర్స్‌తో పాటు పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అభినందించారు.

అసోసియేషన్ అధ్యక్షులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ మాట్లాడుతూ.. పట్టణంలోని పేద ప్రజలు, వాకర్స్ ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతోనే ఈ క్యాంప్ ఏర్పాటు చేశామని, దీనికి సహకరించిన జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్, కామిశెట్టి సత్యనారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



వివిధ వైద్య విభాగాల్లో పలువురు ప్రముఖ నిపుణులు పాల్గొని రోగులను పరీక్షించారు.

- డాక్టర్ బాలాజీ -- జనరల్ ఫిజీషియన్
- డాక్టర్ నాగేశ్వరరావు -- మెడికల్ ఆఫీసర్
- డాక్టర్ నాగు నాయక్ -- దంత వైద్య నిపుణులు
- డాక్టర్ వికాస్ -- కంటి వైద్య నిపుణులు
- డాక్టర్ రాంబాబు -- చిన్నపిల్లల వైద్య నిపుణులు
- డాక్టర్ ప్రసాద్ నాయక్ -- ఎముకల వైద్య నిపుణులు
- డాక్టర్ మణికంఠ -- జనరల్ ఫిజీషియన్.

# వాయిలసింగవరం గ్రామంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- **జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు.**
- **గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు**



**కోదాడ - అక్టోబర్ 2 (సత్యన్నిష్ట)** కోదాడ నియోజకవర్గం పరిధిలోని అనంతగిరీ మండలం వాయిల సింగవరం గ్రామం లో ఈరోజున జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభ కు అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడు తూ దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీతన ప్రాణాలనే అర్పించిన మహనీయుడని కొనియాడారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. గ్రామ ప్రజలు వీబీజీరామ్జీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని రైతులు పంట పొలాలలో నీటి కుంటలు ఏర్పాటు చేసుకొని భూగర్భజలాలను నిల్వ చేసుకోవాలని కోరారు. అలాగే గ్రామ అభివృద్ధి కొరకు యువకులు విద్యావంతులు యన్ఆర్ఐలు స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించాలని ఆయన కోరారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాకర్ల సౌమ్య ఉప సర్పంచ్ కంటు రమాదేవి వార్డు సభ్యులు బుర్రా భవానీ, తమలపాకుల వెంకటేష్, దేవులపల్లి నాగరాజు, గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు, పగిడి రామారావు, దాములూరి మురళి, గుండ్లపల్లి వెంకన్న, బుర్రా వీరబాబు, బుర్రా నాగ మల్లేశ్వరరావు, నేరెళ్ళ నాగేశ్వరరావు, గరిడేపల్లి కనకయ్య, పోతురాజు మధు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మేట్లు మరియు కూలీలు గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లి పోలీసులపై అన్యాయ కేసుల ఆరోపణలు

### ప్రామిసరీ నోట్లు తిరిగి అప్పగించాలని కలెక్టర్‌కు ముప్పిడి మారయ్య వినతి



**నల్గొండ-అక్టోబర్ 2( సత్యనిష్ట):** పోలీసులు తనపై అన్యాయంగా కేసులు నమోదు చేశారని, తమ కుటుంబానికి సంబంధించిన ప్రామిసరీ నోట్లను తిరిగి అప్పగించి న్యాయం చేయాలని కోరుతూ నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి మారయ్య శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, 2018లో జరిగిన గ్రామ ఘర్షణకు సంబంధించి 11-01-2019న తనపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఆరోపించారు. అప్పటి ఏఎస్ఐ సి.హెచ్. శ్రీనివాసరావు, హోంగార్డ్ బి. వీరస్వామి నడిగోటి నరసింహ పేరు తొలగించి తన పేరును చేర్చారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి తనపై నమోదైన కేసును తొలగించాలని కోరారు. అలాగే తమ వదిన ముప్పిడి పిచ్చమ్మ మృతి కేసు విచారణ సందర్భంగా పోలీసులు ఇంట్లో ఉన్న గ్రామస్థుల ప్రామిసరీ నోట్లను స్వాధీనం చేసుకుని ఇప్పటివరకు తిరిగి ఇవ్వలేదని వినతిలో పేర్కొన్నారు. వాటిని తమ కుటుంబానికి అప్పగించాలని, పలుమార్లు కోరినా స్పందన లేదని తెలిపారు. భూమి వివాదాలకు సంబంధించి కూడా తనపై అక్రమంగా కేసులు నమోదు చేశారని, ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.గ్రామంలో జరిగిన అన్ని వివాదాలపై నిష్పాక్షిక విచారణ నిర్వహించి, తనపై నమోదైన అన్యాయ కేసులను తొలగించి, కుటుంబానికి చెందిన ప్రామిసరీ నోట్లను తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని ముప్పిడి మారయ్య వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్



**హైదరాబాద్-అక్టోబర్ 2 (సత్య నిష్ఠ)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి సమక్షంలో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్ తో ఒప్పందం చేసుకున్నాయి. హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు, జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ప్రతినిధులు ముఖ్యమంత్రి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ రెండు సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్ కు సహకారం అందిస్తాయి. నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ సీఎండీ శేఖర్ రెడ్డి గారు, సీఈఓ అనిల్ బాబు గారితో కలిసి రూ. 5.17 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు అందించారు. వికారాబాద్‌లోదఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థ ప్రతినిధి డి. సుమంత్ గారు, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ గారితో కలిసి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా రూ. 4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు అందించారు.

# ఎల్లపూర్‌లో గాంధీ జయంతి

### సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ అజీమ్



**జాన్ పహాడ్ (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్)** పాలకీడు మండలం ఎల్లపూర్ గ్రామ పంచాయతీలోని పూలమాలలతో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేష్, గ్రామ ఉపసర్పంచ్ షేక్ అజీమ్, కార్యదర్శి రవిచంద్రన్, వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు షేక్ రసూల్, అమీనా, చాందిని తదితరులు పాల్గొన్నారు.